"శరణార్థుల సమస్యకు స్వీయ పరిష్కారం"

మన చిక్కులను ఏ దేశం తొలగించబోవడం లేదని శ్రీ జయప్రకాశ్ నారాయణ్ వివరణ

న్యూఢిల్లీ, జూన్ 29—

బంగ్లా శరణార్థుల సమస్యను, సరిహద్దులలో పెరుగుతున్న ఉద్రిక్తతను పరిష్కరించవలసిన కర్తవ్యం ఇండియా ప్రభుత్వానిదేనని, "మనలను చిక్కులనుంచి ఏ దేశం రక్షించబోవడంలే"దని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ అన్నారు.

బంగ్లా శరణార్థుల సమస్యను గురించి వివిధ దేశాల నాయకులకు వివరించే కమిత్తం అదు వారాలపాటు ప్రపంచ పర్యటన జరిపి వచ్చిన శ్రీ నారాయణ్ తమ అనుభవాలను వివరిస్తూ ఈ విషయాలు చెప్పారు.

ప్రస్తుతం బంగ్లాదేశ్‌లో నెలకొనివున్న పరిస్థితులలో పశ్చిమ పాకిస్తాన్ సైనిక పాలకులు అందగా చైనా రంగంలో దిగే అవకాశం వున్నదని సర్వోదయ నాయకుడు అన్నారు.

అటువంటి పరిస్థితి ఏర్పడుతూ వుంటే ఇండియా విమర్శమాత్రంగా వూరుకొనకుండా తగినవిధంగా వ్యవహరించాలని ఆయన అన్నారు.

అంటే అది ఏర్పడ్డ ఎలా వుండాలో శ్రీ నారాయణ్ వివరించలేదు.

"బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని గుర్తించాలి"

న్యాయ ప్రకారం ఏర్పడిన బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని గుర్తించి, దానితో అయుధాలతో సహా సాధ్యమైనంత సహాయం చేయాలని శ్రీ జయప్రకాశ్ నారాయణ్ సూచించారు.

అత్యంత క్లిష్టమైన పరిస్థితిలో ప్రజలని చూసిన ఓర్పును, రాజకీయజ్ఞతను తాను కలుసుకున్న నాయకులందరు ప్రశంసించారు అయన విలేకరులతో చెప్పారు.

ప్రెసిడెంట్ యాహ్యాఖాన్ రేడియో ప్రసంగం దిగ్భ్రాంతి కలిగించిందని ఆయన అన్నారు. బంగ్లాదేశ్ విషయంలో పాకిస్తాన్ పాలకులు తమ విధానాలను మార్చుకుంటారని ఆశపడడం పొరపాటని ఇది స్పష్టం చేస్తున్నదని ఆయన అన్నారు.

భారత ఉపఖండంలో యుద్ధాతీతస్థితి కొనసాగాలని అభిలాషిస్తున్నట్లు తన పరుచుకున్నదని శ్రీ జయప్రకాశ్ అన్నారు.

ప్రపంచంలో పెద్ద మన్లిం దేశం సమగ్రతను కాపాడాలని అరబ్ రాజ్యాలు భావిస్తున్నట్లు కనుపడుతున్నదని ఆయన పేర్కొన్నారు. అన్ని దేశాలు యాహ్యాఖానకు స్నేహపూర్వకమైన సలహా మాత్రమే ఇవ్వవచ్చునని ఆయన అన్నారు.

శరణార్థులకు విదేశ సహాయం

30 కోట్ల మేరకు లభించినదట

న్యూఢిల్లీ, జూన్ 29— బంగ్లాదేశ్ శరణార్థులకు 30 కోట్ల మేరకు విదేశ సహాయం లభించింది.

60 లక్షల శరణార్థులను ఆరు నెలలపాటు పోషించడానికి కనీసం 300 కోట్లు అవసరమని కేంద్ర పునరావాస శాఖ అంచనా.

కడచిన జూన్ 22వ తేదీనాటికి 62 లక్షలమంది ఇండియా వచ్చారు.

వీరి సంఖ్య త్వరలో 80 లక్షలు కావచ్చు.

పార్టీ సభ్యులకు ప్రధాని మందలింపు

న్యూఢిల్లీ, జూన్ 29— శరణార్థులు తిరిగి తూర్పు బెంగాల్ వెళ్ళేట్టు చేయడానికి వీలుగా పాకిస్తాన్ పై తీవ్రమైన ఒత్తిళ్లు గైకొనాలని కోరినందుకు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి తమ పార్టీ సభ్యులను కొందరిని మందలించారు.

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో కొందరు సభ్యులు ప్రభుత్వ విధానాల గురించి చేసిన విమర్శకు ఉద్రిక్తత్వాన్ని ప్రధాని ప్రజాభిప్రాయాన్ని కేంద్రీకరించి, శరణార్థులకు తోడ్పడడానికి మీరు ఏమి చేశారని సభ్యులను ప్రశ్నించినట్లు తెలుస్తున్నది.

పలువురు సభ్యులకు అంతర్జాతీయ సంస్థలతో సంబంధం వున్న సంస్థలతో సంబంధాలు వున్నాయి. వాటిద్వారా ప్రపంచ ప్రజల అభిప్రాయాలను సమీకరించవలసిన అవసరం వున్నదని అమె సూచించారు.

ప్రధాని ప్రభుత్వ విధానాన్ని గట్టిగా సమర్థించినట్లు తెలుస్తున్నది.

సహాయంకొనసాగింపుకు అమెరికా సంకల్పం

న్యూయార్క్, జూన్ 29— తూర్పు బెంగాల్ పునర్నిర్మాణ పరిష్కారకుడికే పరిమితమైన పాకిస్తాన్‌కు సహాయం చేయరాదని పాకిస్తాన్ సమీపక దేశాలు అభిప్రాయపడినప్పటికి ఇస్లామాబాద్‌కు అర్థిక సహాయం కొనసాగించడానికి అమెరికా సంకల్పించినట్లు విదేశాంగ శాఖ సహాయ మంత్రి ప్రకటనద్వారా తెలుస్తున్నది.

సెనేటర్ ఎడ్వర్డ్ కెనెడి నాయకత్వంలో సెనేట్ జ్యూడిషియరీ ఉపసంఘం ముందు సాక్ష్యం నిచ్చుతూ సహాయ మంత్రి శ్రీ జోసెఫ్ సిస్కో ఈ విషయాలు చెప్పారు.

మార్చి 25 వ తేదీకి ముందు పాకిస్తాన్‌కు అమ్మిన ఆయుధాలను ఆదేశానికి సంబంధం విరమించలేదని కూడా ఆయన వెల్లడించారు.

ఇస్లామాబాద్‌కు అయుధాలను తీసుకొనిపోతున్న నౌకలు బయలుదేరగలవని న్యూయార్క్ టైమ్స్ పత్రిక వెల్లడించింది. పాకిస్తాన్ నౌక ఒకటి జూన్ రెండున బయలుదేరుతుందని ఆగస్టులో నాలుగు, అయిదు నౌకలు, బయలుదేరుతాయని పత్రిక వెల్లడించింది.

పాకిస్తాన్ నౌకలో అమెరికా ఆయుధాలు

రుజువు లేదని నౌకాయాన సంస్థ ప్రతినిధి వెల్లడి

మాంట్రియల్, జూన్ 29— పాకిస్తాన్ నౌక "పద్మ"లో అమెరికా ఆయుధాలు వున్నాయని అనుకొనడానికి కారణం కనిపించడం లేదని కీల్ నౌకాయాన సంస్థ ప్రతినిధి జేమ్ హాలిస్ చెప్పారు.

పద్మ నౌకలో వున్న వస్తువులకు సంబంధించి న్యూయార్క్‌లో ఇచ్చిన తాఖీతాలో ఆయుధాలు లేవని అయన ఒక ఇంటర్వ్యూలో చెప్పారు.

తూర్పు బెంగాల్‌లో సైనికుల ప్రవర్తన

బ్రిటిష్ పార్లమెంటరీ ప్రతినిధి వరం ఖండన

లోనగాన్, జూన్ 29—తూర్పు బెంగాల్‌లో పాకిస్తాన్ సైనికుల ప్రవర్తనలో మార్పు రావడం రాజకీయ పరిష్కారానికి అవసరమని బ్రిటిష్ పార్లమెంటరీ ప్రతినిధి వర్గం అభిప్రాయపడింది.

నలుగురు బ్రిటిష్ పార్లమెంటు సభ్యులు శరణార్థుల శిబిరాలను సందర్శించారు.

తూర్పు బెంగాల్‌నుంచి ఇండియాకు వలస రావడానికి దారితీసిన కారణాలు న్యాయం కాదు అని వారు నమ్మినట్లు తెలిపారు.

భయానక అనుభవాల తరువాత తూర్పు బెంగాల్‌నుంచి ప్రజలు వలసవచ్చారని అన్నారు.

ఘెరావ్‌లు నిషేధిస్తూ ప్రత్యేక శాసనం

అవసరం లేదని లోకసభలో న్యాయశాఖ మంత్రి వివరణ

న్యూఢిల్లీ, జూన్ 29— "ఘెరావ్" చేసిన వారిని శిక్షించడానికి ప్రత్యేక శాసనం తీసుకు రావలసిన అవసరంగాని, అవసరంగాని లేదని న్యాయశాఖ మంత్రి శ్రీ హెచ్. ఆర్. గోఖలె నేడు లోకసభలో ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు.

శ్రీ పి. గంగాదేవ్ అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ భారత శిక్షాస్మృతి లా కమిషన్ సమర్పించిన నివేదికలో ఏడు మందికి అంతకుమించి సంయుక్తంగా అక్రమంగా చేసిన నిర్బంధాలను తీవ్ర రూపాలుగా పరిగణించి, మరింత కఠినంగా శిక్షించాలని సిఫారసు చేసినట్లు శ్రీ గోఖలె చెప్పారు.

కమిషన్ నివేదిక ఇటీవలే అందిందని, శిక్ష స్మృతిలో అనేక మార్పులను సూచించారని అయన తెలియజేశారు

ఘెరావ్‌పై నివేదిక సమర్పించమని కమిషన్‌ను కోరలేదని, దాని, దానిని కమిషన్ గురించిందని మంత్రి చెప్పారు.

బ్రిటన్ నుంచి వచ్చిన డాక్టర్ టిన్‌లస్టీ కృష్ణనగర్‌లో ఒక బంగ్లాదేశ్ శరణార్థికి కలరాను నిరోధించే ఇంజక్షన్ యిస్తున్న దృశ్యం

సుఖాడియా రాజీనామాకు ప్రధాని ఇందిర సమ్మతి

జైపూర్, జూన్ 29—

ముఖ్యమంత్రి పదవినుంచి పైదొలగాలనే తన అభ్యర్థనను ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి అంగీకరించినట్టు రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ సుఖాడియా ప్రకటించారు.

రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ సుఖాడియా ఢిల్లీలో ప్రధానితో చర్చలు జరిపి నేటి సాయంత్రం ఇక్కడకు వచ్చారు. అయన పత్రికల వారితో మాట్లాడుతూ తన అభ్యర్థనకు ప్రధాని సమ్మతించారని ప్రకటించారు.

తాను కన్న ప్రధానితో మాట్లాడినప్పుడు తన సీనియర్ సహచరులతో సంప్రదించగలనని చెప్పారని శ్రీ సుఖాడియా వెల్లడించారు.

నేటి ఉదయం తాను తిరిగి ప్రధానితో చర్చించానని, అప్పుడు తన పదవీ విరమణకు ప్రధాని సమ్మతించారని రాజస్థాన్ ముఖ్యమంత్రి వెల్లడించారు.

తాత్కాలిక ఉద్యోగులకు అన్యాయాలు

తొలగింపుకు చర్యలు గైకొనాలని హైకోర్టు సూచన

హైదరాబాద్, జూన్ 29 — తాత్కాలిక ఉద్యోగులకు జరిగిన అన్యాయాలను తొలగించడానికి ప్రభుత్వం చర్యలు గైకొనాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నేడు పేర్కొన్నది.

శ్రీ మురళీధరరావు (లెక్చరర్) దాఖలు చేసిన పిటిషన్ పై తీర్పునిస్తూ ఒకటి, రెండు సంవత్సరాలపాటు సంతృప్తికరంగా పని చేసిన తరువాత తాత్కాలిక ఉద్యోగులను శాశ్వత ప్రాతిపదికపై నియమించడానికి వీలుగా రాష్ట్ర ప్రభుత్వం నిబంధనలను సవరించాలని హైకోర్టు సూచించింది.

ధర్మతేజనుంచి స్వాధీనంచేసుకున్న వస్తువులు

తిరిగి ఇచ్చివేయాలని ఢిల్లీ మేజిస్ట్రేటు ఉత్తర్వు

న్యూఢిల్లీ, జూన్ 29— జయంతి షిప్పింగ్ కంపెనీ మాజీ చైర్మన్ శ్రీ జయంతి ధర్మతేజను లండన్‌లో అరెస్టు చేసినవుడు అయన వద్దనుంచి స్వాధీనం చేసుకున్న వస్తువులను తిరిగి ఇచ్చివేయాలని అదనపు చీఫ్ జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ శ్రీ ఎస్. ఎస్. కక్కర్ ఉత్తర్వుచేశారు.

ఏడు వేల రూపాయల విలువ గల విమానం టిక్కెట్లు, 88 డాలర్ల విలువగల లగేజి క్రెడిట్ కార్డ్స్, పెక్కు వస్తువులు, పత్రాలు, స్వంత వస్తువులు దాక్టర్ తేజ నుంచి పోలీసులు వశపరచుకున్నారు.

లెక్కలు తారుమారుచేసి ప్రభుత్వాన్ని మోసంచేశారని ప్రభుత్వం డాక్టర్ తేజపై నేరారోపణలు చేసి, విచారిస్తున్నది.

వాషింగ్టన్, జూన్ 29— అమెరికా దీనను ఉత్తర వియత్నాం విడుదలచేసిన పత్రంలో తొమ్మిది మాసాలలో వూగ ఇంతోటైనానుంచి అమెరికా సేనలను పూర్తిగా ఉపసంహరించుకొనాలని సెనెట్ ఆమోదించిన ప్రకటనను ప్రతినిధుల సభ నిన్న తిరస్కరించింది.

గుండె జబ్బు చికిత్సకుకొత్తమందు

లక్నో, జూన్ 30— "కంజెస్టివ్ హార్ట్‌ఫెయిల్యూర్" అనే ఒక రకం గుండె జబ్బు చికిత్స చేయడానికి ఒక మందును కనుగొన్నట్లు ఉత్తర ప్రదేశ్ ఆయుర్వేదిక్ లేబొరేటరీ వెల్లడించింది. తగినంత రక్తాన్ని బయటికి ఎంపడంలో గుండె వైఫల్యమే ఈ జబ్బును చికిత్స చేయడంలో ఈ మందు పనికి వస్తుంది.

"కనేర" అనే ఈ కొత్త మందును భారతీయ వైద్యం హోమియోపతి కేంద్ర పరిశోధనా మండలి నిపుణుల బృందం ఇప్పటికప్పుడే ఆమోదించింది కాలేజి ప్రిన్సిపాల్ చెప్పారు.

వార్షిక పరీక్షల రద్దుపట్ల టీచర్స్ ప్రతినిధుల హర్షం

హైదరాబాద్, జూన్ 30 — వార్షిక పరీక్షలను రద్దుచేస్తూ ప్రభుత్వం చేసిన నిర్ణయం సత్రమమార్గంలో గైకొన్న చర్య అని ఉపాధ్యాయ ప్రతినిధులు హర్షం ప్రకటించారు.

పరీక్షలలో మాత్రమే సంస్కరణ వస్తే లాభం లేదని. మొత్తం విద్యా విధానంలోనే మార్పు రావాల శాసనమండలి సభ్యులు శ్రీ వి. వి. రాఘవాచారి అన్నారు.

ఎడవ తరగతి చివర కామన్ పరీక్షలు జరపడం న్యాయంకాదని, అంత చిన్న వయస్సులో విద్యార్థులు అంతటి ఒత్తిడికి తట్టుకొనలేరని అయన అన్నారు.

"పైం ప్రకారం పని ఉద్యమం"

వెంటనే ప్రారంభించాలని ఎన్. జి. ఓ. ల సంఘం కార్యవర్గం ఆదేశం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 30—

"పైమ్ ప్రకారం పని" ఉద్యమాన్ని వెంటనే ప్రారంభించాలని రాష్ట్ర ఎన్. జి. ఓ. ల సంఘం కార్యవర్గం తన సభ్యులను ఆదేశించింది.

కరవుభత్యం పెరగుదల క్రింద అదు రూపాయలు మాత్రమే ఇచ్చి ప్రభుత్వం "ఉద్యోగులను వెన్నుపోటు" పొడిచింది అని కార్యవర్గం అభిప్రాయపడినట్టు ప్రధాన కార్యదర్శి శ్రీ యు. వి. ఎస్. శాస్త్రి చెప్పారు.

56 రోజులపాటు జరిపిన సమ్మెను ఉద్యోగులు విరమించుకుని, పరిష్కారాన్ని ఉదార్తంగా ముఖ్యమంత్రికి వదలి వేశారని, అయితే ప్రభుత్వం ఉదార్తతను చూపలేకపోయిందని కార్యవర్గం అభిప్రాయపడింది.

ఉద్యోగులలో ఏర్పడిన ఆగ్రహావేశాలను కార్యవర్గం గమనించింది. దరల పెరుగుదలను నిరుద్యోగ సమస్య పెరుగుదలను నిరోధించడంలో ప్రభుత్వం ఆశక్తతను బట్టబయలుచేయడానికి జూలై 17 నుంచి నిరసన ప్రదర్శనలు జరపాలని సమావేశంలో నిర్ణయించారు.

సెలవులలో ఆఫీసులకు వెళ్ళరాదని కూడా ఉద్యోగులను సూచించారు. పైమ్ ప్రకారం పని" ఉద్యమాన్ని పూర్తిగా అమలుజరిపాలని పేర్కొన్నారు.

పోలీస్ కాల్పులలో మరణించిన వారి కుటుంబాల సహాయార్థం మృతవీరుల నిధి సేకరించాలని కూడా కార్యవర్గ సమావేశంలో నిర్ణయించారు.

కృష్ణా, గోదావరిజిల్లాలలో బియ్యం ధరల పెరుగుదల

ఆందోళనచెందవలసినపని లేదని పౌర సరఫరాల కమీషనర్ వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 30—

కృష్ణా, గోదావరిజిల్లాలలో బియ్యం ధరలలో పెరుగుదల భయపడవలసినంతగా లేదని, చౌక దుకాణాలు అవసరం లేదని పౌర సరఫరాల కమీషనర్ శ్రీ ఆర్. వి. విఠల్‌రావు "ఆంధ్రజ్యోతి"కి ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో చెప్పారు.

ముఖ్యంగా కృష్ణా గోదావరి జిల్లాలలో ధరలలో పెరుగుదల కొద్దిగా కనిపించింది. అయితే గత సంవత్సరం ఇదే కాలంతో పోల్చి చూసినవుడు పెరుగుదల క్వింటాల్‌కు మూడు, నాలుగు రూపాయలకంటె ఎక్కువ లేదని ఆయన చెప్పారు.

ఈ రెండు జిల్లాలలో 75 శాతం ప్రొక్యూర్‌మెంట్ జరగడం ధరల పెరుగుదలకు ఒక కారణంకావచ్చునని ఆయన అన్నారు అందువల్లనే ఈ రెండు జిల్లాలను ఒక ప్రత్యేక బ్లాక్‌గా చేయడం జరిగిందని శ్రీ విఠల్‌రావు చెప్పారు. ఈ రెండు జిల్లాలనుంచి రాష్ట్రంలోని ఇతర జిల్లాలకు బియ్యం రవాణా చేయడాన్ని నిర్బంధ్ద్వారా క్రమబద్ధంచేయడం జరిగిందని ఆయన వివరించారు.

ఈ సంవత్సరం దేశంలో నిలవలకోసమని మన రాష్ట్రానికి ప్రొక్యూర్‌మెంట్ లక్ష్యం మొదట అయిదు లక్షల టన్నులుగా నిర్ణయించారని, తరువాత కరణార్థుల సమస్య దృష్ట్యా అదనపు ఒప్పందంవల్ల 6.5 లక్షల టన్నులకు పెంచారని ఆయన చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌లో 4.5 లక్షల టన్నుల బియ్యం ఇప్పటికే సేకరించారని, రాబోయే నెలలలో మూడు లక్షల టన్నుల సేకరణకు నిర్ణయించారని కమిషనర్ చెప్పారు. రాష్ట్రంలో లక్ష టన్నుల బియ్యం నిలవ వుంటుందని, అవసరమైనప్పుడు ఈ నిలవలనుంచి చౌక ధరల దుకాణాలకు బియ్యం విడుదలచేస్తారని ఆయన వివరించారు.

ధరల పరిస్థితిని, పౌర సరఫరాల అధికారులు, జిల్లా కలెక్టర్లు జాగరూకతతో గమనిస్తున్నారని, ధరల పెరుగుదల నిరోధించడానికి సమయోచితమైన చర్యలు గైకొనగలరని ఆయన చెప్పారు.

చౌక ధరల దుకాణాలు తెరవాలని సూచిస్తూ కలెక్టర్ల నుంచి తమకు ఎట్టి సమాచారం అందలేదని ఆయన అన్నారు.

ఖరీఫ్ పంటల అవకాశాల గురించి మాట్లాడుతూ వకాంలో వర్షాలు పడడం వల్ల పరిస్థితులు బాగుంటాయని ఆయన అన్నారు.

జూలై 12 వ తేదీన జరిగే కలెక్టర్ల సమావేశంలో ఆహార పరిస్థితిని గురించి చర్చించగలరని కమిషనర్ సూచించారు.

అసెంబ్లీ ఎన్నికలలో కొత్తరకం బ్యాలట్ పత్రాలు

న్యూఢిల్లీ, జూన్ 29— రూపొందించి కూడా కలిగిన బ్యాలట్ పత్రాలను ప్రవేశపెట్టాలని ఎన్నికల కమిషన్ నిర్ణయించినట్టు న్యాయశాఖ మంత్రి శ్రీ గోఖలే లోకసభలో చెప్పారు.

వచ్చే సంవత్సరం జరగవలసిన ఎన్నికలలో ఈ కొత్తరకం బ్యాలట్ పత్రాలను ప్రవేశ పెట్టవచ్చునని ఎన్నికల కమిషన్ భావిస్తున్నట్టు తెలుస్తున్నది.

ధర్మ అప్పారావు కాలేజి, నూజివీడు

లెక్కల లెక్చరరు కావలెను

ఎం.ఎ., లేక ఎం.ఎస్‌సి. (50%) డిగ్రీగల అభ్యర్థులనుండి

జూలై 10 లోగా మాకు దరఖాస్తులు, ఆంధ్రా యూనివర్సిటీ రిజిస్ట్రారు వారికి కాపీలను చేరవలెను.

ఎట్లోజు మాధవాచార్యులు, ఎం.ఎ.
ప్రిన్సిపాల్ & కరస్పాండెంటు.

ఠాకూర్ హరిప్రసాద్ బెయిల్ పిటిషన్ పై నేడే వాదనలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 30— ఆంధ్రప్రదేశ్ రాష్ట్రపతి మాజీ గౌరవ కార్యదర్శి శ్రీ ఠాకూర్ హరిప్రసాద్ జ్యూడిషియల్ కస్టడీని జులై ఎనిమిదవ తేదీవరకు పొడిగిస్తూ అరవనగర మేజిస్ట్రేట్ శ్రీ వెంకటనారాయణరెడ్డి నేడు ఉత్తర్వులు జారీచేశారు.

పోలీసులు జరుపుతున్న విచారణలో 13 వ రాష్ట్రపతికు చెందిన ఒకే నంబరుకు చెందిన రెండు టికెట్లు ఒకటి జనగామ్‌లో, రెండవది తూర్పుగోదావరి జిల్లాలో సు లభించినట్టు నేడు దాఖలు చేసిన నివేదికలో కొత్త ఆరోపణ చేశారు.

నిందితుడు పాత్రులను తన వైపుకు త్రిప్పుకునే అవకాశం వున్న అంశాలను వీలైనంత త్వరలో దర్యాప్తుచేయవలసిందిగా ప్రాసిక్యూషన్‌వారిని ఆదేశించారు.

నిందితుని బెయిల్ పిటిషన్ పై వాదనలను రేపు ప్రారంభించాలని ఆదేశించారు.

ప్రాసిక్యూషన్ తరపున న్యాయవాది శ్రీ గంగావతి వాదిస్తూ, నిందితునికి మరి 15 రోజులపాటు జ్యూడిషియల్ కస్టడీని పొడిగించాలని కోరారు.

పోలీసులు జరుపుతున్న దర్యాప్తులో ఎప్పటికప్పుడు కొత్త విషయాలు వెలికి వస్తున్నాయని, కనుక దర్యాప్తు క్షుణ్ణంగా జరపడానికి ఈ అవకాశం ఇవ్వాలని ఆయన అన్నారు.

కొన్ని ఓటర్లపై వంశీమ ఒత్తిడి చెందిన సలుగురు ఉద్యోగుల ప్రేరేపిత ముద్రలు వున్నట్లు పోలీసులు ఇటీవల కనుగొన్నారని ప్రాసిక్యూషన్ న్యాయవాది పేర్కొన్నారు. వీరందరు విద్యావంతులైనప్పటికి ప్రేరేపిత ముద్రలు వేయడం జరిగిందని, మరి పేర్లు కూడా పెట్టుకున్నారని ఆయన అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఏడుతో నెలకొల్పనున్న పోస్ట్ గ్రాడ్యుయేట్ సెంటర్ కాలేజి విధానను మరొక సంస్థకు క్రమంగా బదిలీచేయడం జరిగిందని ప్రాసిక్యూషన్‌వారు ఆరోపించారు.

మేజిస్ట్రేటు అనుమతితో నిందితుడు శ్రీ హరిప్రసాద్ మాట్లాడుతూ, ఫిల్మ్ స్టార్స్ అట్టి కేసులో హరి ప్రసాద్ నిర్వహించినట్టు చెప్పడం సమంజసం కాదని అన్నారు. నుమారు 12 మంది మంత్రులు, హైకోర్టు న్యాయమూర్తులు, ఎందరో ఉన్నతాధికారులకు ఈ ఉత్సవ నిర్వహణతో సంబంధం వున్నదని అన్నారు.

తనకుకాని, తమ కుటుంబ సభ్యులకుకాని దగ్గర బంధువులకుగాని ఆస్తులు లేవని ఈ సంస్థ ద్వారా తన స్వంతానికి ఒక పైసా కూడా సంపాదించుకోలేదని శ్రీ హరిప్రసాద్ అన్నారు.

తన ఆధీనంలో వున్న సంస్థలలోని ఉద్యోగులపై పోలీసులు దౌర్జన్యం జరుపుతున్నారని అయన ఆరోపించారు.

ఆర్థికంగా, రాజకీయంగా తనపై వత్తిడి తీసుకురావడానికి పోలీసులు ప్రయత్నిస్తున్నారని, పోలీసుల ప్రవర్తనచూస్తూ వుంటే ఇది ప్రజాస్వామ్య ప్రభుత్వమా, లేక మాఫియా ప్రభుత్వమా అని అనుమానం కలుగుతుందని శ్రీ హరిప్రసాద్ అన్నారు.

తమిళనాడు ప్రభుత్వం మహాబలిపురం, నీలగిరులను యాత్రా కేంద్రాలుగా అభివృద్ధి పరచడానికి ఒక కోటిరూపాయల అప్పుతోకూడిన పథకాన్ని కేంద్రానికి పంపినట్టు మద్రాసు వార్త.

తంతి, తపాల శాఖ సిబ్బంది సామర్థ్యం

పెంపుదలకు కృషిపై లోకసభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, జూన్ 29 —తంతి, తపాల శాఖ సిబ్బంది సామర్థ్యం పెంపుదలకు కృషి జరిగుతుందని కేంద్రకమ్యూనికేషన్స్ మంత్రి శ్రీ హెచ్. ఎన్. బహుగుణ నేడు లోకసభలో హామీనిచ్చారు.

కమ్యూనికేషన్స్ మంత్రిత్వ శాఖ పద్దులకు నేడు లోకసభ ఆమోదం లభించింది.

టెలికమ్యూనికేషన్స్ అభివృద్ధికి అవసరమైన పరికరాలు లభించడం లేదని మంత్రి అన్నారు.

రాగితీగల దొంగతనం వలన టెలిఫోన్, టెలిగ్రామ్ సర్వీసు దెబ్బతింటున్నదని అయన అన్నారు.

ఇద్దరు కానిస్టేబుల్స్‌కు సంవత్సరం కఠిన శిక్ష

కొల్హాపూర్, జూన్ 29— దొంగతనం ఇతర నేరాలకు ఇద్దరు కానిస్టేబుల్స్‌కు చెరొక సంవత్సరం కఠినశిక్షను విధించారు.

ఈ ఇద్దరు కానిస్టేబుల్స్ డ్యూటీలోలేని సమయంలో ఒక హోటలోకు వెళ్ళి గదిపోదా చేయాలనే నెపంతో ఒకనిపై అత్యాచారానికి దిగి, 700 రూపాయలు అపహరించారు.

అగర్తలాలోని ఒక శిబిరంలో అన్నం వండుకుంటున్న నిరాశ్రయ శరణార్థులు

వ్యవసాయ కార్మికులకు పశుపోషణకు సహాయం

కేంద్రం నియమించిన కమిషన్ పరిశీలన

బొంబాయి, జూన్ 30—

వ్యవసాయ కార్మికుల ఆదాయాన్ని పెంచడానికి పాడి పరిశ్రమ, కోళ్లు, మేకల పెంపకంవంటి వాటిని ప్రోత్సహించే పథకాలను జాతీయ వ్యవసాయక మిషన్ పరిశీలిస్తున్నది.

వందుల పెంపకానికి కూడా సహాయం చేయాలనే ప్రతిపాదన వుంది.

ఈ విషయం కమిషన్ అధ్యయన బృందం సభ్యుడు శ్రీ చౌధురి రణబీర్ సింగ్ నేడిక్కడ వెల్లడించారు.

ముడి వస్తువుల కోటాల హెచ్చింపు

శ్రీ డి. వి. ఎస్. రాజు విజ్ఞప్తి

హైదరాబాద్, జూన్ 29— రాష్ట్రానికి కేటాయించిన ముఖ్యమైన ముడి వస్తువుల కోటాలను హెచ్చించాలని ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక వాటికలలోని ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు శ్రీ డి. వి. ఎస్. రాజు విజ్ఞప్తి చేశారు.

ప్రస్తుతం వున్న కోటాలు దిగుమతి క్రింద నిర్ణయించబడినవని, వికసిస్తున్న పరిశ్రమ ప్రస్తుత అవసరాలు ఇవి కావని అయన పత్రికా విలేకరులతో అన్నారు.

ఈ కోటాల నిర్ణయం జరిగిన తరువాత ఇప్పటికి రాష్ట్రంలో ఎన్నో పరిశ్రమలు 12 రెట్లు పెరిగాయని అన్నారు.

ఆంధ్రప్రదేశ్ సంక్షేమనిధి గౌరవ కార్యదర్శి పదవి

హైదరాబాద్, జూన్ 30 — హైదరాబాద్ జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీ యు. బి. రామచంద్రరావును ఆంధ్రప్రదేశ్ సంక్షేమనిధి గౌరవ కార్యదర్శిగా నియమించారు.

శ్రీ ఠాకూర్ హరిప్రసాద్‌ను అరెస్టు చేయడం వలన ఏర్పడిన ఖాళీలో ఈ నియామకం జరిగింది.

రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ శ్రీ వి. డి. భోర్‌గడే నాల్గు రోజులపాటు తమిళనాడులో పర్యటన జరపనున్నట్టు మద్రాసు వార్త.

కొత్త చిటీలు

20000 నెలకి రూ 400 50 నెలలు
10000 నెలకి రూ 200 50 నెలలు
5000 నెలకి రూ 100 50 నెలలు
2500 నెలకి రూ 50 50 నెలలు
2500 నెలకి రూ 100 25 నెలలు
1250 నెలకి రూ 50 25 నెలలు
1500 నెలకి రూ 30 50 నెలలు
750 నెలకి రూ 30 25 నెలలు
1000 నెలకి రూ 20 50 నెలలు
500 నెలకి రూ 20 25 నెలలు

మార్గదర్శి
చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్

హెడ్ ఆఫీసు : అబిడ్ సెంటర్, హైదరాబాదు-1 ఫోన్ : 46225
బ్రాంచి : లిమెంట్ రోడు, విజయవాడ-2 ఫోన్ : 2270

"సెలిబ్రిటీ ఎక్స్టెంజి ఎదుట, రాష్ట్రపతి రోడ్ సికింద్రాబాద్" ఫోన్ : 76006
మెయిన్‌రోడ్, గుంటూరు-3 ఫోన్ : 20055

మరొక నౌకలో పాకిస్తాన్‌కు అమెరికా ఆయుధాలు

వచ్చే ఒకటి, రెండు నెలలలో నాలుగయిదు నౌకలలో కూడా యుద్ధ పరికరాల సప్లయి

వాషింగ్టన్, జూన్ 29—

మరొక నౌకలో అమెరికా ఆయుధాలను, ఇతర పరికరాలను పాకిస్తాన్‌కు పంపుతున్నట్టు విదేశాంగ శాఖ ప్రతినిధి నేడు ప్రకటించారు.

న్యూయార్క్ రేవులో "కస్టడీ" వారకలో కొన్ని రకాల పరికరాలను, ఆయుధాలను ఎగుమతి చేస్తున్నారు.

"వచ్చే నెల లేదా రెండు నెలలలో కాలగు. అయిదు నౌకలలో ఆయుధాలను పాకిస్తాన్‌కు సప్లయి చేయడం సంభవమని భావించవచ్చు" అని ఆయన అన్నాడు.

పాకిస్తాన్‌కు ఆయుధాల సప్లయిని నిలిపి వేయాలనే సెనెటర్ ఎడ్వర్డ్ కెనెడి విజ్ఞప్తిని అమెరికా ప్రభుత్వం త్రోసిపుచ్చింది.

పాకిస్తాన్‌కు నౌకరద్వారా ఆయుధాల సప్లయిని కెనెడి నిన్న అండించారు. సెనెటర్ కెనెడి శరణార్థుల ఉపసంహరణ అధిపతిగా ఉపసంహరణకి తెలియచేసిన విధానానికి, ప్రస్తుతం ఆయుధాల సప్లయికి ఎటి సంబంధంలేదని, ఇది విరుద్ధమని కెనెడి విమర్శించారు.

కేరళ పి. ఎస్. పి.

ఫ్రంట్ మంత్రివర్గంలో కొనసాగాలని నిర్ణయం

కొచ్చిన్, జూన్ 29—కమ్యూనిస్టు నాయకత్వానగల ఫ్రంట్ మంత్రివర్గంలో కొనసాగడానికి సంబంధించి ప్రస్తుతపు పరిస్థితిని కొనసాగించాలని ప్రజాసోషలిస్టు పార్టి కేరళ రాష్ట్ర కార్యవర్గం నేటి రాత్రి మూడు గంటల తర్వ అనంతరం నిర్ణయించింది.

ఎస్.ఎస్.పి., పి.ఎస్.పి. విలీనంవల్ల ఏర్పడే పరిస్థితిని దృష్టించేనిమిత్తం ప్రజా, అధికార కాంగ్రెస్ ఉన్నతాధికార సమన్వయ సంఘం సమావేశం రేపు జరగనుండగా నేటి రాత్రి అత్యవసర సమావేశంలో పి.ఎస్.పి. ఈ నిర్ణయంచేసింది.

షెడ్యూల్డు కులాలకు రిజర్వు చేసిన స్థానాల భర్తీకి చర్యలు

కమ్యూనికేషన్స్ మంత్రి శ్రీ బహుగుణ వివరణ

న్యూఢిల్లీ, జూన్ 29—షెడ్యూల్డు సంవత్సరాలుగా షెడ్యూల్డు కులాల, తెగల వారికి కేటాయించిన స్థానాలను వెంటనే భర్తీ చేయాలని, కమ్యూనికేషన్స్ శాఖ ఆదేశించిందని మంత్రి శ్రీ బహుగుణ లోకసభలో చెప్పారు.

కమ్యూనికేషన్స్ శాఖ విద్యలపై చర్చకు సమాధానిస్తూ మంత్రి ఈ విషయం చెప్పారు.

"యాహ్యాఖాన్ ప్రయత్నాలను ఎదిరించిపోరాడుతాము"

బంగ్లా హోంమంత్రి ప్రకటన

ముజఫర్‌నగర్, జూన్ 29 — బంగ్లాదేశ్‌లో సైనిక పాలనను కొనసాగించడానికి కొత్తరాజ్యాంగాన్ని బలవంతంగా విధించాలని ప్రెసిడెంట్ యాహ్యాఖాన్ చేసే ప్రయత్నాలను ఎదిరించి పోరాడగలమని బంగ్లాదేశ్ హోం మంత్రి శ్రీ ఎ. హెచ్. ఎమ్. కమరుజ్జమాన్ అన్నారు.

పాకిస్తాన్ వియోగంగా వ్యవహరిస్తున్న యాహ్యాఖాన్ బంగ్లాదేశ్ ప్రాతినిధ్యం మహాదడంలేదని, బంగ్లాదేశ్ ప్రజలతో ఒప్పందం చేసుకొనడానికి అయనకు హక్కులేదని అయన యాహ్యాఖాన్ ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ పత్రికలవారితో చెప్పారు.

సరిహద్దు రాష్ట్రాలనుంచి ఇతర రాష్ట్రాలకు తమ్ము తీసుకువెళ్ళడానికి సిద్ధంగావున్న అమెరికన్ సి-130 విమానంవద్ద క్యూలో నిలబడివున్న బంగ్లాదేశ్ శరణార్థులు

నేపాలనుంచి భారతీయుల రాక

లోకసభలో ఆందోళన

న్యూఢిల్లీ, జూన్ 29— నేపాల్ నుంచి భారతీయులు ఇటీవల అధిక సంఖ్యలో భారత దేశంలో ప్రవేశించడంపట్ల లోకసభలో పలువురు సభ్యులు ఆందోళన వెలిబుచ్చారు.

తూనమస్యను నేపాల్ ప్రభుత్వం దృష్టికి తెస్తామని విదేశాంగశాఖ ఉప మంత్రి శ్రీ సురేంద్రపాల్ సింగ్ చెప్పారు.

ఇటీవల వర్షాలు నేపాల్‌లో భారతీయులు వ్యతిరేక కలహాలను గురించి, అటు తరువాత వెయి మంది భారతీయులు నేపాల్‌లో ప్రవేశించడం గురించి సభ్యులు ఆందోళన వెలిబుచ్చారు.

సజీలి లేకుండా ప్రపంచ ప్రదక్షిణ

బ్రిటిష్ యువకుని విజయం

లండన్, జూన్ 30— బ్రిటిష్ యువకుడు చేతి విమానంలో మర్యాలో సజీలి లేకుండా ఏకాకిగిని ప్రపంచ ప్రదక్షిణ చేశాడు.

ఈయన తూర్పు వైపునుంచి పశ్చిమ దిశగా ప్రయాణం చేశాడు.

కేరళ పాత కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ కె. శంకరనారాయణన్ పశ్చిమ బెంగాల్ అసెంబ్లీని రద్దుచేయడాన్ని నిరసించినట్లు క్విలన్ వార్త.

నిరాయుధీకరణ చర్చలు

చైనా, ఫ్రాన్స్ కూడా పాల్గొనాలని అమెరికా అభిప్రాయం

జనీవా, జూన్ 30— ఇక ముందు జరిగే నిరాయుధీకరణ చర్చలలో చైనా, ఫ్రాన్స్‌లతోపాటు అన్ని అణ్వాస్త్ర దేశాలు పాల్గొనడం హర్షదాయకం కాగలదని అమెరికా పేర్కొన్నది.

జనీవా నిరాయుధీకరణ సమావేశాలు పునఃప్రారంభం సందర్భంగా చేసిన ప్రకటనలో అమెరికా ఈ విషయం చెప్పింది.

'అయిదుగురికి మిగిలేది ఇద్దరే'

గ్రామంలో ఒక శిశువు పుట్టినప్పుడల్లా, అమ్మమ్మ అలా అనేది. అమ్మమ్మ అలా అనటం మాకు ఇష్టముండేదికాదు. అయితే అమ్మమ్మ మాటలు నిజమే.

కొందరు మశూచివల్లయితే, మిగిలినవారు మలేరియాతో....ఈ జబ్బులంటే మాకు అంత భయం. అవి భయంకర రాక్షసులు.

(మశూచి అంటే ఏమిటి? అని అడగవద్దు. మీ పాఠ్య పుస్తకంలో చూడండి.)

ఇప్పుడు మాకు ఆస్పత్రి ఉంది రెండు మైళ్ళ లోపునే. ఆరోగ్యం, పరిశుభ్రత విషయంలో ఎటువంటి జాగ్రత్త తీసుకోవాలో, అమ్మమ్మ కన్న మాకు బాగతెలుసు. దీనానికి, ఇదివరకటి కన్న ఎక్కువకాలం ప్రజలు జీవిస్తారని డాక్టరు అంటారు—మరో 20 సంవత్సరాలు!

నెయ్యి కలుపయినా....

ఇది ఎలా వీలు పడుతుందో తెలియదు,... మనకు ఇంకా చాల అవసరాలున్నాయి....

అయినా.....

నిన్నటికి ఈనాడు మెరుగు *
కష్టిస్తే రేపింకా మెరుగు

*: "నేటి మన-భారతదేశం" కవిత ప్రతికి
ఈ క్రింది చిరునామాకు వ్రాయండి:
డి.ఎ.వి.పి: పి.టి.ఐ. బిల్డింగ్ పార్లమెంట్ వీధి,
న్యూ ఢిల్లీ.1

9,000 ఎకరాలకు మురుగు బెడద తొలగింపు

"కాశిక" కాల్వకు ఉప ముఖ్యమంత్రి శ్రీ జె. వి. నరసింగరావుచే ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి) అమలాపురం, జూన్ 30—

ఇక్కడికి ఎనిమిది మైళ్ళ దూరానవున్న గొడిలంక గ్రామం సమీపంలోని మోకర్లమూడులోని దిగువ కాశిక మురుగు కాలువకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు మొన్న ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంలో జరిగిన సభలో ఉప ముఖ్యమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు ఉపన్యసిస్తూ ఈ మురుగు కాలువ మరమ్మతులకు మొదట్లో అంచనా వేసిన ఖర్చు మొత్తంలో ఒక లక్ష రూపాయల మొత్తాన్ని మిగిల్చినందుకు మురుగు కాలువల ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ పి. సీతారామరాజుకు, ఈ మురుగు కాలువకుమరమ్మతులు జరిపించడానికి అనుసరించిన పద్ధతులు ఇతర ప్రాంతాలలో మురుగు కాలువలకు మరమ్మతులు జరిపించే వారికి అనుసరణీయంగా వుండగలవని ఆయన అన్నాడు.

సభలో అమలాపురం, ముమ్మిడివరం సమితుల అధ్యక్షులు శ్రీయుతులు ఎస్. కుక్కుటేశ్వరరావు, పి. చిరంజీవిరావు, ఆర్.పి.ఎస్. సూర్యనారాయణరాజు, ప్రెయిస్ల సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ మహ్మద్ హుసేన్ (ఏలూరు) తదితర ప్రముఖులు ప్రసంగించారు. ఉపముఖ్యమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు అమలాపురం సమితికి వివిధ గ్రామాలకు చెందిన వెనుకబడిన తరగతుల రైతులకు కొత్తప్పెర్లను పంచిపెట్టారు.

అమలాపురం సంఘాయతీ సమితి వ్యవసాయశాఖ ఆధ్వర్యాన ఈ కార్యక్రమం కొనసాగింది. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ పి. సీతారామరాజు వందన సమర్పణ చేశారు.

అమలాపురానికి ఎనిమిదిమైళ్ళ దూరానవున్న గొడిలంకగ్రామం సమీపంలోని మోకర్లమూడులో లోయర్ కాశిక డ్రైయిన్‌కు మురుగుకాలువల మరమ్మతుల కార్యక్రమం క్రింద ఈ సంవత్సరం అయిదు లక్షల రూపాయల ఖర్చుతో మరమ్మతులను పూర్తిచేయడం జరిగింది. ఈ మురుగు కాలువ మరమ్మతులకు అరు లక్షల రూపాయల మొత్తం ఖర్చుకాగలదని మొదట్లో అంచనా వేశారు. అంచనావేసిన ఆరులక్షల రూపాయల మొత్తంలో అదులక్షలరూపాయలకు మించకుండా పదిన్నర మైళ్ల పొడవు కలిగిన ఈ మురుగుకాలువకు మరమ్మతులు పూర్తిచేశారు.

లోయర్ కాశిక మురుగు కాలువకు మరమ్మతులు జరగడంవల్ల కాలువ పరివర ప్రాంతాలలో మురుగు నీటివల్ల మునిగిపోతున్న 9 వేల ఎకరాల వరిపొలాలకు వాడ ముంపు ప్రమాదం నుంచి రక్షణ కలుగుతుంది.

వడాలరేవు గ్రామంలో బెస్తల కాలనీకి ప్రారంభోత్సవం

ఇక్కడికి 12 మైళ్ళ దూరానవున్న వడాలరేవు గ్రామంలో తమకు దాదితులకు గృహ వసతి కల్పించడానికి నిర్మించిన వంకెద్దు వెంకన్న నాయుడు ఇళ్ళ కాలనీకి ఉప ముఖ్యమంత్రి శ్రీ జె.వి. నరసింగరావు ఈ నెల 28న ప్రారంభోత్సవం చేశారు.

1969లో వచ్చిన గాలివానవల్ల ఇళ్ళు కోల్పోయిన బెస్త కుటుంబాలవారికి గృహ వసతి కల్పించడానికి 62 వేల రూపాయల ఖర్చుతో 62 ఇళ్ళను కాలనీగా నిర్మించారు.

ఈ కాలనీలో ఇళ్ళు నిర్మించడానికి ప్రభుత్వం నిడివిడిగా 500 రూపాయల మేరకు ఉచిత గ్రాంటు ఇచ్చింది. మిగతా మొత్తాన్ని ప్రజలు శ్రమదానం, ఇతర వర్గాల ద్వారా సమకూర్చారు.

స్వర్గీయ వంకెద్దు వెంకన్న నాయుడు భార్య సూర్యనారాయణమ్మ ఇళ్ళ కాలనీ నిర్మాణానికై తన భర్త స్మారకార్థంగా రెండు ఎకరాల భూమి విరాళంగా ఇచ్చారు.

కాలనీ ప్రారంభోత్సవం సందర్భంగా జరిగిన సభకు తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ శ్రీ ఎల్. హనుమంతయ్య అధ్యక్షత వహించారు. ఉప ముఖ్యమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు ప్రసంగిస్తూ, ఇళ్ళ కాలనీకి భూమిని విరాళంగా ఇచ్చిన దాత పేరిట ఒక ప్రత్యేకతను ప్రకటించి, ఆమె కుమారుడు శ్రీ వి. సత్యప్రసాద్‌కు పుష్పమాలాలంకృతుని చేశారు. గ్రామ సర్పంచ్ శ్రీ పి. నారాయణమూర్తి ఉప ముఖ్యమంత్రికి సంఘాయతీ తరపున సమర్పించిన విజ్ఞాపన పత్రంలో ఇళ్ళ కాలనీ వరకు సిమెంటు రోడ్డు వేయించవలసిందని కోరారు.

సమీపంలోని బ్రిడ్జివద్దనుంచి కాలనీ వరకు సిమెంటు రోడ్డు వేయడంవల్ల వర్షాకాలంలో ఇళ్ళ కాలనీ వరకు వివిధ వాహనాల రాకపోకలు నిరాటంకంగా కొనసాగడానికి వీలేర్పడుతుందన్నారు.

బెస్తల కోఆపరేటివ్ సొసైటీ తరపున సమర్పించిన మెమొరాండంలో, బెస్తలను వెనుకబడిన తెగల జాబితాలో చేర్చాలని, బెస్త కుటుంబాలవారికి బంజరు భూములు మంజూరు చేయాలని కోరారు.

ఉపముఖ్యమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు తనకు సమర్పించిన విజ్ఞప్తి పత్రాలకు సమాధానమిస్తూ, బెస్తలకు ప్రభుత్వం ఇతోధికంగా సహాయం చేస్తున్నదన్నారు. సిమెంటు కాంక్రీటు రోడ్డు నిర్మాణం, బంజరు భూముల పంపిణీ విషయాలను ప్రభుత్వం పరిశీలిస్తుందని ఆయన హామీఇచ్చారు. తుపానువల్ల నష్టపడిన బెస్తల కుటుంబాలవారికి గృహ సామగ్రిని, కొత్త దోనెలను, వీరెలను, వాకలను, మంగలను తదితర కుటుంబాలవారికి నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు.

ఈదరపల్లి కాలువ పంచెనకు ప్రారంభోత్సవం

అమలాపురం—గన్నవరం రోడ్డు మార్గంలో ఈదరపల్లి కాలువపై సుమారు తక్కు రూపాయల ఖర్చుతో నిర్మించిన వంతెనను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు మొన్న ప్రారంభోత్సవంచేస్తూ, రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాలకు మరమ్మతులకు, కొన్ని కొత్తరోడ్ల నిర్మాణానికి, పున్న రోడ్లు వెడల్పు చేయడానికి రాబోయే సంవత్సరం ప్రణాళికలో 25 కోట్ల రూపాయల మొత్తాన్ని కేటాయించనట్లు తెలియచేశారు. పశ్చిమ జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ ఎస్. వి. పి. వి. కె. సత్యనారాయణరావు అధ్యక్షత వహించారు. రోడ్లు భవనాల శాఖ సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ మహ్మద్ షాహ్ మొహియుద్దీన్ ఉప ముఖ్యమంత్రికి స్వాగతవచనం సమర్పించారు. సభలో కాసనపల్లుడు శ్రీ కె. ప్రభాకరరావు ప్రసంగిస్తూ, కోనసీమ తూని రోడ్లు అధ్వాన్న స్థితిలో వున్నాయన్నారు. పెనుగుడివద్ద ఇప్పుడు వున్న బ్రిడ్జి పానే శాశ్వత బ్రిడ్జిని త్వరలో నిర్మించాలని కోరారు. అంబాజీపేట సమీపాన కొత్త బ్రిడ్జి వెడల్పు చేయాలని, కోనసీమ ప్రాంతంలోని రోడ్లు లారీ వాహనాల రాకపోకలకు అనుకూలంగా లేవని ఆయన చెప్పారు. ఉప ముఖ్యమంత్రి శ్రీ జె.వి. నరసింగరావు మాట్లాడుతూ కోనసీమ ప్రాంతంలోని రోడ్లు మాత్రమే అధ్వాన్నస్థితిలో వున్నట్లు భావించరాదని రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాలలోని రోడ్ల పరిస్థితి ఇంచుమించు ఇదేవిధంగా వున్నదని అన్నారు. ఈ జిల్లాలోని రోడ్ల మరమ్మత్తులకు వాటిని వెడల్పు చేయడానికి పెద్దపీట లభించేట్టు చూస్తానని ఆయన హామీ ఇచ్చారు.

అంబాజీపేట సమీపంలో కొత్త బ్రిడ్జిని నిర్మించవలసిన అవసరాన్ని తాను కూడా గుర్తించానని బ్రిడ్జి నిర్మాణానికి వెంటనే చర్యలు తీసుకోనవలసిందని అధికారులను ఆదేశిస్తానని ఉప ముఖ్యమంత్రి చెప్పారు.

అమలాపురం అసిస్టెంటు ఇంజనీరు శ్రీ కె. సూర్యనారాయణ వందన సమర్పణ చేశారు.

జిల్లా హైవేస్ సిబ్బంది తరపున ఒక రాయబారవర్గం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ జె. వి. నరసింగరావును కలుసుకొని, జి. వో. ప్రకారం వేతనాల స్కేళ్ళను సవరించవలసిందని కోరారు. హైవేస్ శాఖ ఉద్యోగులకు ఎమోలుమెంటు చేకూరేటట్లు చూస్తానని ఆయన హామీ ఇచ్చారు.

యాత్రా కేంద్రంగా వరంగల్లు ప్రాంతం

అభివృద్ధి చేయనున్నట్లు శ్రీమతి రోడామిస్త్రీ వెల్లడి

వరంగల్లు, జూన్ 30— రాష్ట్రంలో యాత్రా కేంద్రాలుగా అభివృద్ధిచేసే మూడు ప్రదేశాలలోను వరంగల్లు ఒకటని మూడు శాఖ మంత్రిణి శ్రీమతి రోడామిస్త్రీ ఇక్కడ చెప్పారు.

విశాఖపట్నం, నాగార్జునసాగర్ మిగిలిన రెండు ప్రదేశాలని ఆమె చెప్పారు.

జిల్లాలోని యాత్రా స్థలాలను సందర్శించిన తరువాత విన్న విశేషాలతో మాట్లాడుతూ ఈ విషయం చెప్పారు. జిల్లాలో వచ్చేనెలనుంచి యాత్రికులకోసం మినీ బస్సు ఒకటి నడుపుతామని తూడా మంత్రి చెప్పారు.

శ్రీ పంక్షేపు కేంద్రాన్ని, కాకతీయ హాస్టల్‌ను కూడా ఆమె సందర్శించారు.

హుజూరాబాద్‌లో విద్యార్థి ఆత్మహత్య

హుజూరాబాద్, జూన్ 30— కరీంనగరం జిల్లా హుజూరాబాద్ జూనియర్ కాలేజి విద్యార్థి కె. యోగి 28 వ తేదీ రాత్రి సుమారు 12 గంటలకు ఇంట్లో ఆత్మహత్య చేసుకున్నాడు.

శవాన్ని స్థానిక పోలీసువారు పంచనామా చేశారు.

ఇతని వయస్సు 19 సంవత్సరాలు. వివాహం అయినది.

హైదరాబాదు, జూన్ 30 — కార్యనిర్వాహక సభ్యుడు శ్రీ ఎ. నరసింగరావు అధ్యక్షతన ఎని మంది సభ్యులతో ఏర్పాటైన జేసీత పారిశ్రామిక సంఘాలనిర్వాహక కమిటీ వేతనాల సంఘం జూలై ఒకటవ తేదీనుంచి ఐదవ తేదీవరకు ఈ క్రింది ప్రాంతాలలో పర్యటిస్తుంది. సంఘసభ్యులు ఒకటవతేదీన ఎమ్మిగనూరు, రెండవతేదీన కాడిపత్రి, ధర్మవరం, మూడవ తేదీన పుట్టపర్తి, ప్రొద్దుటూరు, నాలుగవతేదీన పుత్తూరు, నారాయణవరం, రేణిగుంట, అయిదవ తేదీన తిరుపతి ప్రాంతాలను సందర్శిస్తారు.